## ట్రంప్‌ను మించిన సెక్యూరిటీతో కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి

వెళ్లడం ఈ విమర్శలకు కారణమైంది. సామాన్యుడనని చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ అసలు రూపం మరోసారి బయటపడిందంటూ దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి. కేజ్రీవాల్ ట్రిప్ కోసం ఏర్పాటు చేసిన భారీ భద్రతపై ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చురకలు వేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భద్రతతో కేజ్రీవాల్ భద్రతను పోల్చారు. "వీఐపీ సంస్కృతి అంటూ యావత్ ప్రపంచాన్ని ఆడిపోసుకున్న కేజ్రీవాల్ ఈరోజు డొనాల్డ్ ట్రంప్‌కు మించి సెక్యూరిటీ కవర్‌తో తిరిగుతున్నారు" అంటూ ఆమె ట్వీట్ చేశారు.

## నిర్లక్ష్యంపై హైకోర్ట్ సీరియస్

మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యంపై న్యాయస్థానం సీరియస్ అయ్యింది. వైసీపీ మాజీ నేత విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి సీఆర్‌జెడ్ పరిధిలో చేపట్టిన నిర్మాణాలపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేశారు

దీనిపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరుగగా.. ఈరోజు (బుధవారం) మరోసారి హైకోర్టులో విచారణకు విచారణకు వచ్చింది. కేవలం పైకి కనిపించే గోడను తొలగించి ఇసుక కింద ఉన్న గోడను తొలగించకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది కోర్టు. నివేదికలో ఈ విషయాన్ని చెప్పకపోవడంపై మండిపడింది. భూమి లోపల ఉన్న గోడను కూడా తొలగించాలని అధికారులకు న్యాయస్థానం ఆదేశించింది. అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు అయ్యే ఖర్చును మాజీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి కంపెనీ నుంచి వసూలు చేయాలని జీవీఎంసీకి ఆదేశించింది.

కాంక్రీట్ నిర్మాణాలతో ప్రకృతికి జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కమిటీ వేయాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ప్రకృతికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి సొమ్మును కంపెనీ నుంచి వసూలు చేయాలని స్పష్టీకరించింది. ప్రైవేటు కంపెనీపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సంబంధిత అధికారికి స్పష్టం చేసింది. భీమునిపట్నం సమీపంలోని సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలు(రెస్టోబార్లు) విషయంలో కూడా సర్వే చేయాలని అధికారుల బృందానికి న్యాయస్థానం ఆదేశించింది. వచ్చే వాయిదా నాటికి సమాచారం తమ ముందు ఉంచాలని హైకోర్టు స్పష్టం చేసింది.

## సీఎం రేవంత్‌తో చర్చకు సై

మొదటిపేజీ తరువాయి

బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం

## దేశంలో ఇదే తొలిసారి



మొదటిపేజీ తరువాయి

నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని సీఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల కోరారు.

## ఆరు లేన్లుగా విజయవాడ-హైదరాబాద్ రహదారి విస్తరణ

ఫైనల్ టెండర్లను జనవరి 30న తెరిచారు. మధ్యప్రదేశ్లోని భోపాల్ కు చెందిన ఓ కంపెనీ ఈ పనిని దక్కించుకుంది. ఈ సంస్థతో మార్చి నెలాఖరులోపు కేంద్రం ఒప్పందం కుదుర్చుకోనుంది. ఇక రహదారి అధ్యయనం, రోడ్డు భద్రత అంశాలు కలిపి డీపీఆర్ తయారీకి రూ.9.86 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ఒప్పందం జరిగిన తరువాత ఆరు నెలల్లో సమగ్ర నివేదికను సదరు సంస్థ కేంద్రానికి అందించాల్సి ఉంటుంది. ఒప్పందంలో ఇదే విషయాన్ని పొందుపరచనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్హెచ్-65 రోడ్డును హైదరాబాద్ అవతల.. అంటే దండు మల్కాపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ విజయవాడ సమీపంలో ఉన్న గొల్లపూడి వరకు దాదాపు 265 కిలోమీటర్ల మేర ఆరు లేన్లుగా విస్తరించనున్నారు.

## శాశ్వతంగా అంతమొందించే ప్రయత్నాల్లో ఉంది

మొదటిపేజీ తరువాయి

రాశారు. రాష్ట్రంలో తిరిగే రైళ్లకు అందమైన తమిళ పేర్లు పెట్టకుండా హిందీలో పేర్లు పెడుతున్నారని, ఇలాంటివి పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వం తమిళ భాషను శాశ్వతంగా అంతమొందించే ప్రయత్నాల్లో ఉన్నట్టు స్పష్టమవుతుందని ఆయన ధ్వజమెత్తారు. ఇటీవల తన జన్మదినం సందర్భంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ ఆర్ఎన్ రవి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జాతీయ నాయకులంతా శుభాకాంక్షలు తెలిపారని, వీరందరిదీ ఒక ఎత్తయితే, తనకు శుభాకాంక్షల సందేశం పంపిన సోదరి డాక్టర్ తమిళిసై మరో ఎత్తులో నిలిచారని ప్రశంసించారు. మూడు భాషల్లో ఆమె తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషం కలిగించిందని, ఆంగ్లం, తమిళంలోనే కాకుండా తెలుగుభాషలోనూ ఆమె గ్రీటింగ్ చెప్పారని, ఇక్కడ ఓ విషయాన్ని గమనించాల్సి ఉందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు హిందీ భాష ఎంచుకోకుండా తెలుగు భాష ఎంచుకోవడం తమిళుల మనస్తత్వాన్ని తెలుపుతోందన్నారు.



తనకు తెలుగు రాయడం, చదువడం రాదని, సోదరి తమిళిసై తెలుగు రాష్ట్రంలో గవర్నర్‌గా పనిచేయడం వల్ల తెలుగులో టైప్ చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోగలిగారన్నారు. వీటన్నింటిని బట్టి ప్రతిభాషకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవడం విద్యార్థుల భవిష్యత్తుకు మంచిదని, అదే సమయంలో నిర్బంధంగా ఓ భాషను అమలు చేస్తే వారికి గుదిబండగా మారుతుందన్నారు.

తమిళిసైలా రాష్ట్రంలో తమిళం, ఆంగ్లంతో పాటు ఏ భాషనైనా ఐచ్ఛికంగా ఎంపిక చేసుకుని చదివితే ఎలాంటి సమస్య ఉండదని, అలాకాకుండా తమిళుల మనస్తత్వానికి విరుద్ధంగా హిందీ భాష మాత్రమే నేర్చుకోవాలంటూ బలవంతం చేయడాన్నే డీఎంకే ఆది నుంచి వ్యతిరేకిస్తోందని ఆ లేఖలో వివరించారు. రాష్ట్రంలో సీబీఎసఈ పాఠశాలల్లో హిందీ నేర్చుకోవడాన్ని ఎలా అనుమతిస్తున్నారంటూ కొంతమంది అజ్ఞానులు విమర్శిస్తున్నారని, ఆ పాఠశాలన్నీ కేంద్ర ప్రభుత్వ సిలబస్‌నే పాటిస్తాయనే విషయం వారికి తెలియకపోవడం గర్హనీయమన్నారు. రాష్ట్ర సిలబ్‌సను పాటించే ఏ పాఠశాలలోనూ త్రిభాషా విద్యావిధానాన్ని అమలు చేయడం లేదనే విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు.

## నిరుద్యోగ యువతకు లక్ష వరకు ఖాళీలు

మొదటిపేజీ తరువాయి

ఐదేళ్లలో 10 లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్‌లను అందించనుంది. ఈ ఏడాదికి పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ 2025 నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలవగా.. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు తాజాగా ప్రారంభమయ్యాయి. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 300కు పైగా కంపెనీల్లో లక్షకు పైగా ఇంటర్న్‌షిప్‌లను అందిస్తుంది. మార్చి 12, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఏడాదిపాటు శిక్షణ ఇస్తారు. శిక్షణ కాలంలో ప్రతి నెలా రూ.5 వేల చొప్పున స్టైఫండ్ ఇస్తారు. దీనితోపాటు కంపెనీలో చేరే ముందు రూ.6,000 (వన్‌టైం గ్రాంట్) కూడా చెల్లిస్తారు. ఏడాదిలో ఆరు నెలలు క్లాస్ రూంలో.. మిగిలిన 6 నెలలు ఫీల్డ్‌లో శిక్షణ ఉంటుంది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తొలుత తమ పేర్లను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, ఆ తర్వాత దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదు. 21 నుంచి 24 ఏళ్ల మధ్య వయసు ఉన్న యువతీ యువకులు ఈ ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దూరవిద్యతో పాటు పదో తరగతి పాసైన అభ్యర్థులు కూడా అర్హులే. టెన్త్‌తోపాటు ఐటీఐ, పాలిటెక్నిక్, బీఏ, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బీఫార్మసీ వంటి డిగ్రీలు కలిగివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ప్రభుత్వ ఉద్యోగాలు చేసే కుటుంబాలకు చెందినవారు, ఏడాదికి రూ. 8 లక్షల ఆదాయం కలిగిన కుటుంబాలకు చెందినవారు ఈ ఇంటర్న్‌షిప్‌కు అనర్హులు. అలాగే ఐఐటీ, ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన వారు కూడా అనర్హులే.

## మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం

మొదటిపేజీ తరువాయి

పేపర్ 1కు పరీక్ష జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటల వరకు పరీక్ష జరగగా.. విద్యార్థులను గంట ముందు నుంచే అంటే ఉదయం 8 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఇక పరీక్ష మొదలయ్యాక 9.05 నిమిషాలకు వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు వాచ్‌లు, సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు నేటి నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే. అలాగే మార్చి 6 నుంచి అంటే రేపట్నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వీరికి మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు



పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరవుతున్నారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్‌లతోపాటు, అబ్జర్వర్లు కూడా ఇంటర్ పరీక్షల విధుల్లో పాల్గొంటున్నారు. ఇక పరీక్షకేంద్రాల వద్ద 100 మీటర్ల దూరంలో బీఎన్ఎస్ 163 (144 సెక్షన్) అమల్లో పెడుతున్నారు. ఇది మార్చి 20వ తేదీ వరకు కొనసాగుతుంది. సీసీ కెమెరాల నీడలో పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఎక్కడా ఎలాంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా పెట్టినట్లు అధికారులు తెలిపారు.

## విషాదంగా మారుతున్న ప్రేమ పెళ్లిళ్లు

మొదటిపేజీ తరువాయి

పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. ఈ మేరకు కౌసల్య చంద్రశేఖర్ తో పాటు కౌసల్య తండ్రి శివప్పను కూడా పంచాయితీకి పిలిపించారు. కుప్పంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో రాజీ చేసేందుకు ప్రయత్నించారు.

కానీ, కూతురి ప్రేమ వివాహం చేసుకోవడం ఇష్టంలేని శివప్ప.. పెద్దల సమక్షం లోనే కత్తితో కౌసల్య, చంద్రశేఖర్ లపై ఒక్కసారిగా దాడికి దిగాడు. ఈ ఊహించని ఘటనతో అంతా షాక్ అయ్యారు. అసలు అక్కడ ఏం జరుగుతుందో అర్థం చేసుకోనేలోపే.. శివప్ప ప్రేమ జంటపై కత్తి పోట్ల వర్షం కురిపించాడు. శివప్పను ఆపే ప్రయత్నంలో మరో ఇద్దరు కూడా కత్తి గాయాలకు గురయ్యారు. అయితే ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కౌసల్య, చంద్రశేఖర్ లను చికిత్స కోసం దగ్గర్లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



తొలి అడుగు, చిన్న కోడూరు, మార్చి 05 :చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామానికి చెందిన కడారి పెద్ద లింగం 52 సం" కాలుజారి ప్రమాదవశాత్తు చెరువులు మృతి చెందాడు. ఇతనికి భార్య ఒక కొడుకు కూతురు ఉన్నారు.

## తయారీ, ఎగుమతుల ప్రోత్సాహానికి రెండు కొత్త కార్యక్రమాలు



తొలిఅడుగు,: ప్రపంచం యావత్తు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ వైపు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయిలో అందుబాటులోకి వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకునేందుకు సంసిద్ధం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ పారిశ్రామిక రంగానికి పిలుపు ఇచ్చారు. తయారీ, ఎగుమతి రంగాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రెండు కొత్త మిషన్లు (కార్యక్రమాలు) ప్రారంభించబోతున్నట్టు ఆయన చెప్పారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో బడ్జెట్ అనంతర వెబినార్‌లో నియంత్రణలు, పెట్టుబడులు, వ్యాపార సరళీకరణ సంస్కరణలపై ప్రధాని మాట్లాడారు. మెరుగైన టెక్నాలజీ, ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రపంచ డిమాండుకు దీటుగా వారికి అవసరమైన కొత్త ఉత్పత్తులను గుర్తించాలని పరిశ్రమకు ఆయన సూచించారు. నూతన ప్రపంచ డిమాండును తీర్చగల సామర్థ్యం భారత పరిశ్రమకున్నదని ఆయన అన్నారు. ఎన్నో సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి నిలిచి భారత్ నేడు ప్రపంచ వృద్ధికి చోదకశక్తిగా మారిందని ఆయన పేర్కొన్నారు. నేడు ప్రతి దేశం భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యం పటిష్ఠం చేసుకోవాలనుకుంటున్న కారణంగా ఆ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని పారిశ్రామిక రంగానికి సూచించారు. స్థిరమైన విధానాలు, సంస్కరణల పట్ల చిత్తశుద్ధి కారణంగా పరిశ్రమకు ప్రభుత్వంపై కొత్త విశ్వాసం ఏర్పడిందని చెప్పారు. ఎంఎసఎంఈలకు కొత్త రుణ విధానాలు: దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రలకు (ఎంఎసఎంఈ) తక్కువ వడ్డీపై సకాలంలో రుణాలందించేందుకు కొత్త విధానాలు అందుబాటులోకి రావలసిన అవసరం ఉన్నదని ప్రధాని నొక్కి చెప్పారు. తొలిసారిగా పారిశ్రామికవేత్తలవుతున్న మహిళలు, ఎస్‌సీ, ఎస్‌టీ ఆంత్రపెన్యూర్లకు రూ.2 కోట్ల వరకు రుణాలు అందించనున్నట్టు తెలిపారు. ఎంఎసఎంఈలకు రుణాలందించినంత మాత్రాన చాలదని, చక్కని మార్గదర్శకత్వం కూడా కావాలని పేర్కొంటూ వారికి అవసరం అయిన మెంటార్‌షిప్ కార్యక్రమాలు రూపొందించాల్సిందిగా పారిశ్రామిక రంగ ప్రతినిధులకు పిలుపు ఇచ్చారు. తాము జన్‌విశ్వాస్ 2.0 బిల్లును ప్రవేశపెట్టనున్నామంటూ ఆర్థికేతర నియంత్రణలపై సమీక్షకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు ప్రధాని చెప్పారు. నియంత్రణలేవైనా ఆధునికం, అనుసరణీయంగాను, విశ్వసనీయత పెంచేవిగాను ఉండాలని వ్యాఖ్యానించారు.

## ఇల్లు లేని ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

- ఇందిరమ్మ మోడల్ ఇల్లును జనం తిరిగే ప్రదేశంలో నిర్మించాలి
- చిన్నకోడూరు తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతి పత్రం
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



తొలి అడుగు, చిన్నకోడూరు, మార్చి 05 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లో భాగంగా చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మిస్తున్న ప్రదేశాన్ని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండల కార్యకర్తల తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఇందిరమ్మ మాడల్ ఇల్లును ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణం లో వున్నా వున్నా ఐకేపీ భవనము పక్కన ఇరుకుగా వున్నా ప్రదేశం లో తూ తూ మంత్రంగా నిర్మించి చేతులు దులుపుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని అధికారులకు తెలియజేసారు. అంతేకాకుండా అట్టి ఇరుకుగా వున్నా ప్రదేశం లో నిర్మాణం చేపట్టవద్దని వెంటనే జనం తిరిగే ప్రదేశం లో ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు పక్కన విశాలంగా వున్నా ప్రభుత్వ భూమి లో నిర్మాణం చేపట్టాలని అందుకోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహసీల్దార్ హరీ కిరణ్ గారికి మరియు నిర్మణం సక్రమంగా జరిగేలా చూడాలని ఎంపీడీఓ జనర్ధన్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వినర్ కొమ్ము ప్రశాంత్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి భూపతి రెడ్డి, ఫిషెర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్.నాయకులు నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు, పెరబోయిన కనకరాజు, కొమ్ము ఎల్లయ్య, ఇరుమల ఎల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## గూడ్స్, ప్యాసింజర్ వాహనాల్లో ఇక ఆ డివైజ్ తప్పనిసరి !



తొలిఅడుగు, హైదరాబాద్ : కొత్తగా వాహనాలు కొనబోతున్న వారికి అలర్ట్. ప్రతీ ట్యాక్సీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, గూడ్స్ వాహనాలకు 'వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ (వీఎల్టీడీ)'లను అమర్చుకోవడాన్ని తెలంగాణలో తప్పనిసరి చేయనున్నారు. దీంతో ఈ నిబంధనను అమలు చేయనున్న దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలువనుంది. సరుకు రవాణా వాహనాలతో పాటు ప్రయాణికుల వాహనాలకు తప్పనిసరిగా వీఎల్టీడీ ఉండాలని తెలంగాణ రవాణా శాఖ అధికారులు అంటున్నారు. రాష్ట్రంలో ఈ నిబంధన అమలుకు అనుమతి కోరుతూ కేంద్ర రవాణా శాఖ అధికారులకు ఇటీవలే లేఖ రాశామని తెలిపారు. అవసరమైతే హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ఉన్న రవాణాశాఖ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి, అత్యవసర సమయంలో వీఎల్టీడీ అమర్చిన వాహనాల కదలికలపై నిఘా ఉంచుతామని చెబుతున్నారు. రాష్ట్రంలో కొత్తగా రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రతీ ట్యాక్సీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, గూడ్స్ వాహనాలతో పాటు ఇప్పటికే తిరుగుతున్న ఈ రకం వాహనాలకు వీఎల్టీడీలను అమరుస్తామని అంటున్నారు. ఏ వాహనంలోనైనా అనుకోని ఘటనలు జరిగితే, క్షణాల్లో పోలీసులు వాహనాన్ని వెంబడించి పట్టుకోవచ్చు. అయితే తప్పనిసరిగా వాహనం నంబరు లేదా వాహనం నంబరులోని కనీసం చివరి నాలుగు అంకెలను చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రవాణా శాఖకు అనుమతులు వచ్చిన తర్వాత ప్రయాణికుల వాహనాలు, గూడ్స్ వాహనాలను తయారు చేసే కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం గైడ్ లైన్స్‌ను జారీ చేస్తుంది. వాహనాన్ని తయారు చేసే క్రమంలోనే వీఎల్టీడీని అమర్చాలని నిర్దేశిస్తుంది. ఇప్పటికే వినియోగంలో ఉన్న వాహనాల్లో వీఎల్టీడీ పరికరాన్ని అమర్చేందుకు దాదాపు రూ.10వేలు ఖర్చవుతాయి. లొకేషన్ ట్రాకింగ్ పరికరం లేని వాహనాలను రవాణా శాఖ అధికారులు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తారు.

## రుణాలకు మహిళల పరుగులు
## క్రెడిట్ స్కోర్ పర్యవేక్షణ కూడా ఎక్కువే..



తొలిఅడుగు, హైదరాబాద్ : మహిళలు రుణాల కోసం పురుషులతో పోటీ పడుతున్నారు. గత ఐదేళ్ల కాలం (2019–2024)లో రుణాలు తీసుకునే మహిళల సంఖ్య 22 శాతం పెరిగిందని, వారిలో అధిక శాతం మంది సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల వారేనని ట్రాన్స్ యూనియన్ సిబిల్, నీతి ఆయోగ్‌కు చెందిన మహిళా ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫామ్(డబ్ల్యూఈపీ), మైక్రోసేవ్ కన్సల్టింగ్ (ఎంఎసీ) ఉమ్మడిగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. రుణగ్రహీతల నుంచి నిర్మాతలుగా పరివర్తన: భారత ఆర్థిక వృద్ధి కథనంలో మహిళల పాత్ర" పేరిట ఈ నివేదిక రూపొందించారు. వారు తీసుకుంటున్న రుణాల్లో అధిక మొత్తం వినియోగ డిమాండ్ పెరగడానికే పోతున్నదని, వ్యాపారాలకు పోతున్న సొమ్ము చాలా తక్కువగా ఉంటున్నదని ఆ నివేదికలో తెలిపారు. వ్యాపార అవసరాల కోసం రుణాలు తీసుకున్న వారి సంఖ్య కేవలం 3 శాతం ఉన్నట్టు పేర్కొన్నారు. వ్యక్తిగత రుణాలు, కన్స్యూమర్ డ్యూరబుల్ రుణాలు, ఇంటి రుణాలు వంటి వ్యక్తిగత రుణాల వాటా 42 శాతం ఉండగా బంగారం రుణాల సంఖ్య 38 శాతం ఉంది. మహిళలు రుణాలు తీసుకోవడమే కాకుండా క్రెడిట్ స్కోర్‌ను చురుగ్గా పర్యవేక్షించుకుంటున్నారని నీతి ఆయోగ్ తెలిపింది. గత ఏడాది డిసెంబర్ నాటికి 2.7 కోట్ల మంది మహిళలు క్రెడిట్ స్కోర్ పర్యవేక్షించుకోవడం వారిలో పెరుగుతున్న ఆర్థిక చైతన్యానికి చిహ్నమని తెలిపింది. 2024లో ఇలా స్వయం పర్యవేక్షణ చేసుకున్న మహిళల వాటా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 49 శాతం ఉన్నట్టు ఆ నివేదిక తెలిపింది.

# సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాత

తొలిఅడుగు డెస్క్ : రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు పిఠాపురం సంస్థానా న్ని పరిపాలించిన వారిలో చివరి వాడు. సాహిత్య చక్రవర్తి, కళా ప్రపూర్ణ, సాహిత్య పోషకులు, డాక్టర్ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దర్ 1907–1948 పిఠాపురం సంస్థానా ధీదులుగా ప్రసిద్దులు. ఆయన 1885, అక్టోబర్, 5 న మంగాయ మ్మ, రావు వేంకట మహీపతి గంగాధర రామారావు దంపతులకు జన్మించాడు. ఐదు సంవత్సరాల వయసు వచ్చే సమయానికి తండ్రి మరణించాడు. అప్పుడు గంగాధర రామారావు దత్తపుత్రుడు వారసు డు కాడని, రాజ్యాధికారం తనదే అని కోర్టుకు ఎక్కాడు. ఈ వ్యాజ్యం ఎక్కువ రోజులు నడిచి చివరకు విజయలక్ష్మి ఆయననే వరించింది. ఈ వ్యాజ్యం కోర్టులో ఉన్నంత కాలం, అనంతరం ఆయన మైనారి టీ తీరేవరకు ఈ సంస్థానం కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అధీనంలో ఉంది. ఈ సమయంలో ఆయన మద్రాసు లోని న్యూయింగ్టన్ కళాశాలలో ఉండి విద్యాభ్యాసం చేశాడు. ఈ సమయంలోనే సంస్కృతం, తెలు గు, కన్నడం, తమిళం, ఆంగ్ల భాష లను నేర్చుకుని ఈ ఐదు భాషలలో ఉత్తమ గ్రంథాలను పఠించాడు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కవిత్వం చెప్పగలిగే నేర్పును సంపా దించాడు. తర్వాత నూజివీడు సంస్థానాధిపతియైన రాజా వెంకట రంగయ్యప్పారావు ప్రథమ పుత్రిక అయిన ఆండాళమ్మను 1906, ఏప్రిల్ 2 న వివాహం చేసు కున్నాడు. వంశాచారమును బట్టి ఆండాళమ్మ అత్తింటికి వచ్చిన వెంటనే చిన్నమాంబా దేవిగా తన పేరును మార్చుకున్నది. తర్వాత 1907, ఫిబ్రవరి 19 న పిఠాపురం సంస్థానపు సింహాసనాన్ని అధిష్ఠిం చాడు. 1948లో సంస్థానాలు, జమీందారీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఇతడు పిఠాపురం మహారాజుగా వెలుగొందాడు. ఆయనకు చిన్న మాంబా దేవి ద్వారా మొదట 1910లో గంగాధర రామారావు అనే పుత్రుడు జన్మించాడు. తర్వాత వారికి సూర్యారావు అనే కుమారుడు, మంగయమ్మ, భావ యమ్మ, సీతాదేవి, కమలాదేవి అనే కుమార్తెలు కలిగారు. ఆయన కుమార్తె సీతాదేవి బరోడా సంస్థాన పు మహారాణి అయ్యింది. రాజా సూర్యారావు గారు 79 సంవత్స రాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు. ఆయన తన తండ్రిచేత స్థాపించ బడిన పిఠాపురం హైస్కూలు, కాకినాడ కాలేజీలను అమితమైన ధనం వెచ్చించి అభివృద్ధి చేసి దక్షిణ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలు మరొకటి లేదని పించాడు. కాకినాడ కాలేజీని ఫస్ట్ గ్రేడ్‌గా ఉద్ధరించి ఎన్నో భవనాలను కట్టించాడు. ఆ కాలేజీలో చదివే స్త్రీలకు, పేద విద్యార్థులకు ఉచితం గా చదువు చెప్పాడు. అంతే కాకుండా పట్టభద్రులై విదేశాలకు వెళ్లి, ఉన్నతవిద్య పొందగోరే వారికి సంపూర్ణ ధనసహాయం చేశాడు. పిఠాపురం హైస్కూలులో హరిజన విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నెలకొల్పి దానికయ్యే వ్యయాన్ని అంతా తానే భరించా డు. వారికి ప్రైవేటు టీచర్లను కూడా ఏర్పరిచి అనేకమందిని వృద్ధిలోనికి తీసుకు వచ్చాడు. రాజమండ్రి లోని వీరేశలింగోన్నత పాఠశాల ఆయన పోషణతోనే నడిచింది. రఘుపతి వేంకటరత్నం నాయుడు ప్రేరణతో కాకినాడలో బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరాన్ని, అనాథ శరణాల యాన్ని ఏర్పాటు చేశాడు. రాణీ చిన్నమాంబాదేవి కోరికపై కాకినాడ లేడీస్ క్లబ్‌కు 40 ఎకరాల స్థలాన్ని ఇచ్చాడు. రాణీ ఆధ్వర్యంలో పిఠా పురంలో ఘోషా స్కూలును నడిపాడు. 1920 ప్రాంతములో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు పిఠాపురం సందర్శించి నప్పుడు ఇతడు సుమారు లక్షరూపాయలు పారితోషికంగా ఇచ్చాడు. ప్రాచ్య, పాశ్చాత్య విద్యలను సమదృష్టితో గౌరవించి వాటి అభివృద్ధికై ఎంతో ధనాన్ని వెచ్చించాడు. ఆయన ఔదార్యము తోనే తెలుగు దేశము లోని ఆనాటి ప్రతి సాహిత్య సంస్థ అభివృద్ధిని చెందింది. ఆంధ్ర భాషాభివర్ధినీ సమాజము, విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలకు విశేషమైన ధన సహాయం చేశాడు. జయంతి రామయ్య స్థాపించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తును ప్రోత్సహించి సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణానికి కారకుడైనాడు. అంతే కాకుండా ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిషత్తు ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి ముద్రించారు. ఆయన సాహిత్య ప్రపంచానికి చేసిన సేవ అంతా ఒక ఎత్తు, సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి, ప్రచురణకు పాటుపడటం ఒక ఎత్తు. 1911, మే 12 న జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో జయంతి రామయ్య పంతులు నిఘంటు నిర్మాణానికి చేసిన ప్రతిపాదన విని, ఆ నిఘంటు నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం భరించడానికి సంసిద్ధుడైనాడు. ఆ ప్రకటనకు సభలోని వారంతా ఆనంద పడ్డారు. జయంతి రామయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన నిఘంటువుకు "శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు" అని నామకరణం చేశారు. ఈ నిఘంటు నిర్మాణానికి కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రి, తంజనగరము తేవప్పెరు మాళ్ళయ్య, పురాణపండ మల్లయ్య శాస్త్రి, పేరి పాపయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణ శాస్త్రి, పిశుపాటి చిదంబర శాస్త్రి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, దర్భా సర్వేశ్వర శాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి, ప్రయాగ వేంకటరామ శాస్త్రి, అమలాపురపు విశ్వేశ్వర శాస్త్రి, బులుసు వేంకటే శ్వర్లు, చిలుకూరి వీరభద్ర శాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, చెఱుకుపల్లి అప్పారాయ శాస్త్రి, ఇంద్రగంటి సూర్య నారాయణ శాస్త్రి, చిలుకూరి విశ్వనాథ శాస్త్రి, ఆకుండి వేంకట శాస్త్రి, ఓలేటి సూర్యనారాయణ శాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, పన్నాల వేంకటాద్రిభట్ట శర్మ, దివాకర్ల వేంకటావధాని మొదలైన పండితులు పాటుపడ్డారు. పిఠాపుర సంస్థాన చరిత్రలో రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు కాలం స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు. ఆయన సంస్థాన లో ఆస్థాన పండితులుగా శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి (తర్కశాస్త్రం), తాతా సుబ్బరాయ శాస్త్రి (వ్యాకరణం), చిలుకూరి నారాయణ శాస్త్రి, వేదుల సూర్యనారాయణ శాస్త్రి, గుదిమెళ్ల వేంకట రంగాచార్యులు (విశిష్టాద్వైతము), వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి (వేదం), దెందుకూరి నరసింహ శాస్త్రి (వేదాంతం), తుమురాడ సంగమేశ్వర శాస్త్రి (సంగీతం) మొదలైన దిగ్గంతులు ఉండేవారు. ఈ పండితుల సహకారంతో ఆయన ప్రతి యేటా పీఠికాపుర సంస్థాన విద్వత్పరీక్షల పేరుతో విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో శాస్త్ర పరీక్షలు నిర్వ హించి, ఉత్తీర్ణులైన వారిని కానుకల తో సత్కరించేవాడు. ప్రబంధ రచనలో కూడా పోటీలు నిర్వహించే వాడు. ఆనాటి సుప్రసిద్ధ పండితులు ఎందరో ఈ పరీక్షలలో బహూకృతులైనవారే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, వేంకట రామకృష్ణ కవులు ఆయన ఆస్థాన కవులుగా ఉన్నారు. వీరు కాక చిలకమర్తి లక్ష్మీనరసింహం, కందుకూరి వీరేశలింగం, టేకుమళ్ళ అచ్యుత రావు, దేవగుప్తాపు భరద్వాజము, పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి, శొంఠి భద్రాద్రి రామ శాస్త్రి, వేంకట పార్వతీశ కవులు, దాసరి లక్ష్మణకవి, వేదుల రామచంద్రకీర్తి, శ్రీరాం వీరబ్రహ్మకవి, మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి, కూచి నరసింహము, నడకు దుటి వీరరాజు మొదలైన ఎందరో కవులు ఆయన చేత సన్మాన సత్కారాలనుఅందు కున్నారు. 1929, జనవరి 29 న మద్రాసు గవర్నరు వెల్లింగ్‌టన్ ప్రభువు ఆయనకు మహారాజా అనే బిరుదును ఇచ్చి గౌరవించాడు.1938, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు గౌరవ డి.లిట్. పట్టాను ప్రదానం చేశారు.1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించారు. రాజా సూర్యారావు గారు 79 సంవత్సరాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు.

# హిందీ భాష వ్యాప్తికి మోటూరి ఎనలేని సేవలు

తొలిఅడుగు డెస్క్ : మోటూరి సత్యనారాయణ హిందీ భాష ప్రచారానికి ఎనలేని సేవలు అందించిన విద్యావేత్త. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ సభలో సభ్యులు. 1966 వరకు రాజ్యసభ (భారత ప్రభుత్వ ఎగువ సభ) లో నామినే టెడ్ సభ్యులు. భారత రాజ్యాంగం లో హిందీని అధికారిక భాషగా మార్చడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. రాజభాష కమిషన్ సభ్యులుగా, స్వాతంత్ర్య సమర యోధులుగా, రాజ్యసభ సభ్యులు గా, హిందీ వికాస సమితి స్థాపకులు గా, హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శిగా, బహుభాషా వేత్తగా బహుముఖ సేవలు అందించిన ప్రతిభా శాలి. భారత ప్రభుత్వ పద్మశ్రీ, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. మోటూరి సత్యనారాయణ (ఫిబ్రవరి 2, 1902 – మార్చి 6, 1995) 1902, ఫిబ్రవరి 2 వ తేదీన కృష్ణా జిల్లా దొండపాడు గ్రామంలో పెద పిచ్చయ్య, రత్తమ్మ దంపతు లకు జన్మించారు. ప్రాథమిక విద్య అనంతరం తెలుగు, సంస్కృతం అభ్యసించారు. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉన్నతులైన గురువుల వద్ద శిక్షణ పొంది హిందీ బాగా అభ్యసించారు. తర్వాత ఇంగ్లీషు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మొద లైన భాషలు కూడా నేర్చుకున్నారు. ఆయనకు రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, ఐతిహాసిక, వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో లోతుగా ప్రవేశం ఉండేది. ఆయన హిందీ ప్రచారంతో జీవితాన్ని ప్రారంభించి క్రమంగా సంఘటకులుగా, కార్య దర్శిగా, చివరకు 1938లో హిందీ ప్రచార సభకు ప్రధాన కార్యదర్శి అయి 1961 వరకు కొనసాగారు. ఆ సంస్థ ప్రథమ ప్రధాన కార్యదర్శి పండిత హరి హర శర్మకు కుడి భుజంగా ఉండి సహకరించారు. అయన దూరదృష్టి, అవగాహన వల్లనే ఈ సభ హిందీ సాహిత్య సమ్మేళనం, ప్రయాగవారి బంధనం నుండి విముక్తి పొంది 1927లో స్వతంత్ర సంస్థగా ఆవిర్భవించింది. మోటూరి ప్రధాన కార్యదర్శిగా ఉన్నంతకాలం దక్షిణ భారత హిందీ ప్రచార సభ చరిత్రలో సువర్ణా క్షరాలతో లిఖింప దగినది. 1936లో ప్రచారసభకు 4 రాష్ట్రాలలో, 4 ప్రాంతీయ శాఖల నిర్మాణం అయన దూరదృష్టిని నిరూపిస్తుంది. మోటూరి సత్య నారాయణ... మహాత్మాగాంధీ, రాజేంద్ర ప్రసాద్ లకు అత్యంత విశ్వాస పాత్రులు. 1946లో జరిగిన సభ రజతోత్స వానికి బాపూజీ 12 రోజులు ఉండి సమావేశాలు జరిపించారు. ప్రతి దినం గాంధీ ప్రార్థనా సమావేశాలలో వేలాది మంది పాల్గొనేవారు. మద్రాసు కార్పొరేషన్ నుండి త్యాగరాయ నగరంలో సుమారు ఐదున్నర ఎకరాల భూమిని సంపాదించి అప్పటి అవసరాల కనుగుణంగా భవనాలను నిర్మిం చారు. ముద్రణాలయం, పుస్తక ప్రచురణ, పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆదాయం సమకూర్చారు. హిందీ ప్రచారాన్ని పెంపొందించ డానికి ప్రతి రాష్ట్రంలోను, కొన్ని జిల్లాలలోను, మండలాల వారీగా సంరక్షకులను ఏర్పాటుచేసి నూతన ప్రణాళికల ద్వారా దక్షిణ భారత మంతా మారుమూలల వరకు హిందీని వ్యాపింప జేశారు. మోటూరి నేతృత్వ కృషి ప్రజలలో హిందీ పట్ల ప్రేమ, గౌరవం పెంచింది. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమం లో జైలు శిక్ష అనుభ వించారు. స్వాతంత్ర్య సమర యోధులుగా తామ్రపత్ర గ్రహీతలయ్యారు. రాజకీయ రంగంలో కూడా విలువైన సేవలు అందించారు. భారత రాజ్యాంగ చట్టంలో 17వ భాగం రాజభాష అధ్యాయ నిర్మాణంలోను, దాని డ్రాఫ్టింగ్, రాజ్యాంగ సభలో నెగ్గించడంలో అయన కృషి, సహకారం ఎంతో ఉన్నాయి. రాష్ట్ర పతి ద్వారా 1954 నుండి 1966 వరకు వరుసగా రెండుసార్లు రాజ్య సభ సభ్యుడిగా నామినేట్ చేయ బడ్డారు. 1956లో రాజభాషా కమి షన్ కు సభ్యులుగా పని చేశారు. తెలుగు భాషా సమితి స్థాపక కార్యదర్శిగా "తెలుగు విజ్ఞాన సర్వస్వం" 16 భాగాలలో ప్రచురిం చారు. అదే విధంగా హిందీ వికాస సమితిని కూడా స్థాపించి హిందీలో "విశ్వవిజ్ఞాన సంహిత" పేరుతో హిందీ విజ్ఞాన సర్వస్వాలను ప్రచురింప చేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను కళాప్రపూర్ణతో గౌరవిస్తే, కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ తో సన్మానించాయి. భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ (1958), పద్మభూషణ్ (1962) పురస్కారాల్ని ఇచ్చి గౌరవించింది. అయన సేవలను పురస్కరించు కుని హైదరాబాదులో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన 1957లో పెద్ద ఎత్తున అభినందన సభ జరిపి అభినందన గ్రంథం సమర్పించారు. ఆయన 1995 సంవత్సరం మార్చి 6 వ తేదీన పరమపదించారు.

# సంపాదకీయం

సవాళ్ల మధ్య సాగేనా అభివృద్ధి?

భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్ప ర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి. నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 3,22,359 కోట్ల బడ్జెట్ భారీగా కనిపిస్తున్నా అమలుకు అవసరమైన వనరుల కొరత వెన్నాడుతోంది. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల హామీల అమలుకుప్రాధాన్యమిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో చెప్పినా రాష్ట్ర సొంత ఆదాయం అంతంత మాత్రంగానే ఉన్నందున, నిధుల సమీకరణకు చేసే ప్రయత్నాలు సఫలం కాకపోతే బాహుబలి బడ్జెట్ పూర్తిగా అమలు కావడం సందేహాస్పదమే. అప్పులు, వడ్డీలకే రూ. 60 వేల కోట్లు చెల్లించవలసి ఉంటుంది. కార్పొరేషన్ల రుణాలు అదనం. నరేంద్ర మోడీ నాయకత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వంకూడా గత 11 ఏళ్ళ ఏలుబడిలో ఎడాపెడా రుణాలు దూసి తెచ్చి అప్పుల భారతాన్ని మిగిల్చింది.

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తూ అప్పులపై ఆధారపడిన భారీ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు అమలు చేయాలంటే లక్ష కోట్లకు పైగా రుణాలు తీసుకోక తప్పదని అంచనా. ఆర్థిక మంత్రి ఈ అంశాన్ని చెప్పకనే చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి సాగించిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించడం, పునర్నిర్మాణం కూటమికి కత్తిమీద సామేనని భావిస్తున్నారు. స్వర్ణాంధ్ర -2047 దార్శనిక పత్రంలో పేర్కొన్న లక్ష్యాల సాధనకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ పునాది వంటిదే. 95 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు నిలిపివేయడం వల్ల రూ. 40 వేల కోట్లు కోల్పోవలసి వచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు దీటుగా నిధులు కేటాయించకపోవడం, కేంద్ర నిధులను మళ్లించడం వల్ల నవ్యాంధ్రకు రావలసిన లబ్ధి చేకూరలేదు. మూలధన చెల్లింపులు రూ. 24,430 కోట్లు కాగా, మూలధన వసూళ్లు రూ. 1,04,382 కోట్లు. కాగా రెవెన్యూ వసూళ్లు రూ. 2,17,976 కోట్లు, చెల్లింపులు రూ. 2,51,162 కోట్లు. ద్రవ్యలోటు రూ. 79,926 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు. ఈ అంతరం ఆందోళన కలిగించేదే. ఇప్పటికే భారీ రుణభారంతో తల్లడిల్లుతున్న ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అప్పులు తేవడం మరింత భారమే. అయినా రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవడానికి పోటాపోటీగా అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ హామీలను అమలు చేసి తీరవలసిందే. మార్కెట్ నుండి, ఆర్థిక సంస్థల నుండి భారీగా అప్పులు చేయక తప్పదు. ప్రతిపాదిత రూ. 40,635 కోట్ల మూలధన వ్యయం నిధుల కొరత దృష్ట్యా ఏ మేరకు సాధ్యమో వేచిచూడాల్సిందే. రాష్ట్రానికి కీలకమైన సేద్యపు రంగాన్ని రూ. 48,341 కోట్ల బడ్జెట్‌తో మెరుగుపరచాలని ప్రతిపాదించారు. జగన్ ప్రభుత్వం పట్టించుకోని బిందు, తుంపర సేద్యానికి కూటమి ప్రభుత్వం మళ్ళీ సబ్సిడీలను పునరుద్ధరించడం పూలు, పండ్ల తోటలు, ఇతర ఉద్యాన పంటల అధికోత్పత్తికి, పండ్ల ఎగుమతులకు తోడ్పడగలదు. ఇటీవల అనంతపురం నుండి ప్రత్యేక రైలులో విదేశాలకు ముంబై ద్వారా అరటిపండ్లు ఎగుమతి చేశారు. సరైన అరటి మొక్కలు రాష్ట్రంలోనే రైతులకు సరఫరా చేస్తే పండ్ల ఉత్పత్తిని పెంచి ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జనకు తోడ్పడగలరు. కొన్ని హైదారాబాద్ కంపెనీలు వైరస్ సోకిన అరటి పిలకలను సరఫరా చేయడం వల్ల అరటి గెలలు కోతకు ముందే నేలకూలి రైతులు లక్షల్లో నష్టపోయారు. నకిలీ రోగగ్రస్థ మొక్కల కంపెనీలపై ఉద్యాన, వ్యవసాయ అధికారులు తగు నిఘా వుంచి అన్నదాతలను నష్టాల బారినుండి కాపాడాలి. బడ్జెట్‌లో బిసిల సంక్షేమానికి రూ. 33,260 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖలకు రూ. 19,265 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 10,909 కోట్లు, రవాణా శాఖకు రూ. 8,785 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖలకు రూ. 13,862 కోట్లు, ఇంధన శాఖకు రూ. 13,600 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు కేటాయించారు. ఇదంతా అంకెల గారడీ అని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సంపద సృష్టించి అభివృద్ధి ఫలాలను పేదలకు అందించి రాష్ట్ర స్థూలఉత్పత్తి (జిఎస్‌డిపి)ని 2047 నాటికి రూ. 2.4 లక్షల కోట్లకు పెంచాలనే బృహత్ లక్ష్యం అమలుకు ఎన్నో అవరోధాలున్నాయి.

ఇందుకు కేంద్రం, వివిధ సంస్థలు, అంతర్జాతీయ సహాయ సహకారాలతో నవ్యాంధ్రలో సేద్యం, పరిశ్రమలు, ఐటి, ఫార్మా, సేవా, శాస్త్ర, విజ్ఞాన సాంకేతిక రంగాలను ఉత్తేజితం చేసి, పారిశ్రామికీకరణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనను మెరుగు పరచాలి. భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్పర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి. భారత ప్రభుత్వం ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ అనే ఉదాత్త కార్యక్రమం ప్రారంభించింది. దేశానికి స్వాతం త్ర్యం వచ్చి 78 ఏళ్ళైనా ఇప్పటికీ రక్షిత మంచినీరు సరఫరా లేని గ్రామాలెన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. జలజీవన్‌కు బడ్జెట్‌లో రూ. 2800 కోట్లు కేటాయించి మారుమూల ప్రాంతాలకు సైతం నీరందించాలనే ఆర్థిక మంత్రి కేశవ్ ప్రయత్నం హర్షణీయం. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయించడం సరైందే. కేంద్ర ప్రభుత్వం పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినందున వచ్చే మూడేళ్ళలో పూర్తి చేసి గరిష్ఠ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాలి. నిర్వాసితులకు సహాయ పునరావాసానికికేంద్రం నుండి గరిష్ఠంగా నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషి చేయాలి.

# ఐదు లక్షల స్మార్ట్ ఏసీల విక్రయ లక్ష్యం




తొలిఅడుగు డెస్క్ : ప్రముఖ ఎయిర్ కండీషనింగ్ ఉత్పత్తుల కంపెనీ బ్లూస్టార్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 5 లక్షల యూనిట్ల స్మార్ట్ ఏసీలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతక్రితం ఏడాది 70,000 యూనిట్ల అమ్మకాలు చేసినట్లు బ్లూస్టార్ మేనేజింగ్ డైరెక్టర్ బి త్యాగరాజన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన నూతన శ్రేణీ ఎసిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తమ కంపెనీ 0.8 టీఆర్ నుంచి 4 టీఆర్ సామర్థ్యం కలిగిన 150 ఏసీలను కొత్తగా అందుబాటులోకి తెచ్చిందన్నారు. వీటి ధరలు రూ.28,990 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఇందులో 40 మోడళ్లు స్మార్ట్‌వైఫై ఎసిలని వెల్లడించారు.గది ఏసీల్లో తమకు 13.75 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. వచ్చే ఏడాది దీన్ని 14.5 శాతానికి చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రూ.100 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ ప్లాంట్‌ను విస్తరించనున్నామన్నారు. 2025-26లో మొత్తంగా రూ.200 కోట్ల మూలధన వ్యయం చేయనున్నామన్నారు. ప్రస్తుతం తమ అన్ని ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యం 14 లక్షల యూనిట్లుగా ఉందని.. క్రమంగా దీన్ని 18 లక్షల యూనిట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. శ్రీసిటీ ఉత్పత్తి సామర్థ్యం 6.5 లక్షల యూనిట్లుగా ఉందని.. వచ్చే ఏడాదిలో 8.25 లక్షల యూనిట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బ్లూస్టార్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) గిరిష్ హింగోరని మాట్లాడుతూ.. స్మార్ట్ ఏసీల్లో వాయిస్ కమాండింగ్, ఎఐ ఫీచర్లు కలిగిన ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 15 లక్షల యూనిట్ల అమ్మకాలను అంచనా వేస్తున్నామన్నారు. 2023-24లో 10 లక్షల యూనిట్ల విక్రయాలు చేశామన్నారు. స్మార్ట్ ఏసీ విక్రయాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తోన్నామన్నారు.

# వాణిజ్య యుద్ధంతో క్షీణించిన ప్రపంచ స్టాక్ మార్కెట్లు



తొలిఅడుగు డెస్క్ : ప్రపంచ ఆర్థికవ్యవస్థపై వాణిజ్య యుద్ధం ప్రభావాలతో ఆందోళనలు పెరగడంతో బంగారం, స్వల్పకాలిక బాండ్లు, మేజర్ కరెన్సీలు తరలిపోవడంతో అన్ని చోట్లా స్టాక్స్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. చమురు క్షీణించింది. న్యూయార్క్ నుండి లండన్, టోక్యో వరకు ఈక్విటీలు పడిపోయాయి. స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 500 (ఎస్ �do పి) ఎన్నికల ర్యాలీ తర్వాత 3.4 ట్రిలియన్ల తుడిచిపెట్టుకుపోయింది. దాదాపు ఒక శతాబ్దంలో ఎన్నడూ లేనంతగా చైనా, కెనడా, మెక్సికోలపై అమెరికా కొత్త సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ప్రతి చర్యగా ఆయా దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తున్నాయి. 2025లో ఫెడరల్ రిజర్వ్ మూడు క్వార్టర్ పాయింట్ల రేటు కోతలలో వ్యాపారులు పూర్తిగా ధర నిర్ణయించారు. ఎస్ do పి 500లో 1.9 శాతం పడిపోయింది. నాస్-డాక్ 100- 1.7 శాతం నష్టపోయింది. డౌ.జోన్స్ ఇండిస్ట్రియల్ యావరేజ్ 1.7 శాతం పడిపోయింది. మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగాక్యాప్స్ గేజ్ 2.8శాతం పడిపోయింది. రస్సెల్ 2000 - 2.4శాతం పడిపోయింది. పదేళ్ల ట్రెజరీలపై దిగుబడి నాలుగు బేసిస్ పాయింట్లు తగ్గి 4.11 శాతానికి చేరుకుంది. డాలర్ మార్క్‌లో పెద్దగా మార్పు రాలేదు. ప్రధాన కరెన్సీల్లో స్విస్ ఫ్రాంక్ , జపనీస్ యెన్‌లు పెరగగా, మెక్సికో పెసో నష్టాలకు దారి తీసింది. కెనడా లూనీ హెచ్చుతగ్గులకు గురైంది. అమెరికా కార్పోరేట్ క్రెడిట్ మార్కెట్‌లో నష్టాలను కొలిచే డెరివేటివ్స్ సూచికలు వేగం పుంజుకున్నాయి. ట్రంప్ తిరిగి అమెరికా అధ్యక్షులుగా ఎన్నిక కావడం వాల్‌స్ట్రీట్‌లో సంబరాలు జరుపుకునేందుకు కారణమైంది. ఎందుకంటే ట్రంప్ పరిపాలన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని పందెం వేసుకున్నారు.

# మసాలాల తయారీలోకి జెమినీ ఎడిబుల్స్



తొలిఅడుగు డెస్క్ : ఫ్రీడమ్ బ్రాండ్ నేమ్‌తో వంటనూనెలు విక్రయిస్తున్న హైదరాబాద్ కంపెనీ 'జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా' తాజాగా మసాలా ఉత్పత్తుల తయారీ, డిస్ట్రిబ్యూషన్ వ్యాపారంలోకి ప్రవేశించింది. ఇందుకోసం కోయంబత్తూరుకు చెందిన శ్రీ అన్నపూర్ణ ఫుడ్స్‌తో కలిసి జీఈఎఫ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో జాయింట్ వెంచర్ (జేవీ)ను ఏర్పాటు చేసినట్లు మంగళవారం ప్రకటించింది. ఈ జేవీలో ఇప్పటికే రూ.70 కోట్లు పెట్టుబడిగా పెట్టినట్లు జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి తెలిపారు. ఈ జేవీ ద్వారా భవిష్యత్‌లో ప్లాంట్ ఏర్పాటు కోసం వచ్చే రెండేళ్లలో మరో రూ.50 కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ భాగస్వామ్య సంస్థ తొలి ఏడాదిలోనే రూ.100 కోట్ల ఆదాయాన్ని చేరుకోగలదని భావిస్తున్నామని అన్నారు. వచ్చే ఐదేళ్లలో రెవెన్యూను రూ.1,000 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తమిళనాడుకు పరిమితమైన అన్నపూర్ణ మసాలా ఉత్పత్తులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ మార్కెట్లకు సైతం విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఏపీలో మసాలా తయారీ ప్లాంట్: రోజుకు వంద టన్నుల తయారీ సామర్థ్యంతో కూడిన ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ అన్నపూర్ణ ఫుడ్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ విజయ్ ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం కంపెనీ కోయంబత్తూరులో రోజుకు 30 టన్నుల తయారీ సామర్థ్యంతో కూడిన ప్లాంట్‌ను కలిగి ఉంది.

# మెదడును గుల్లచేస్తున్న సైలెంట్ కిల్లర్స్..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** మీకు తెలియకుండానే మీ మెదడు గుల్లబారుతుంది. మీకన్నా అది సోమరిగా మారిపోతుంది. అందుకు ఏకైక కారణం మీరే. అవును తెలిసీతెలియక చేసే కొన్ని అలవాట్లే మెదడు ఆరోగ్యాన్ని క్షీణించేలా చేస్తున్నాయని అధ్యయనాలు చెప్తున్నాయి. మెదడుకు పదును పెట్టడకపోవడం. ఏ చిన్న విషయానికి మొబైల్ ఫోన్ మీద ఆధారపడటం వంటివి మెదడు సామర్థ్యంపై తేరుకోలేని ప్రభావం చూపుతున్నాయట. మన మెదడును సరైన మార్గంలో ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే అంత బలంగా మారుతుంది. కానీ, మారుతున్న జీవనశైలి అలవాట్లు మన జ్ఞాపకశక్తిని, ఆలోచనా నైపుణ్యాలను నెమ్మదిగా బలహీనపరుస్తాయి. మనలో చాలా మంది మెదడుకు హానికలిగించే పనులను మనకు తెలియకుండానే అలవాటు చేసుకుంటున్నాం. అందుకే చాలా మందిలో ఏకాగ్రత నిలవలేక ఇబ్బంది పడటం. లేదా మానసికంగా అలసిపోయినట్లు అనిపించడం, ఏదీ గుర్తుండకపోవడం వంటి సమస్యలకు ఈ అలవాట్లే కారణం కావచ్చు. కొంతమంది మల్టీ టాస్కర్లుగా పిలిపించుకోవడానికి ఎంతో గర్వంగా ఫీలవుతుంటారు. కానీ, ఈ అలవాటు మీకుంటే ఇప్పుడే మానేయండి. ఒకే సారి ఎక్కువ పనులు చేయడం వల్ల మెదడుపై మరింత ఎక్కువ భారం పడుతుంది అని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇలా మల్టీటాస్కింగ్ చేసేటప్పుడు మన మెదడు ఒకేసారి ఎక్కువ విషయాలమీద ఫోకస్ నిలవపలేక ఇబ్బందిపడుతుంటుంది. ఇది మతిమరుపునకు దారితీస్తుంది.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. అది సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది. జ్ఞాపకశక్తి సంబంధిత పరిస్థితుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రతిరోజూ 30 నిమిషాల నడక లేదా కొన్ని స్ట్రెచింగ్ వ్యాయామాలు కూడా మీ మెదడు శక్తిని పెంచుతాయి. మీ జ్ఞాపకశక్తిని పదునుగా ఉంచుతాయి. పజిల్స్, చిక్కు ప్రశ్నలు లేదా సమస్య పరిష్కారం కనుగొనడం వంటి పనులు మెదడుకు మేత వంటివి. మెదడును సవాలు చేసే అవకాశం కల్పించకపోతే అది సోమరిగా మారిపోతుంది. వ్యాయామం లేకుంటే కండరాలు బలహీనపడినట్లే, క్రమం తప్పకుండా మెదడు కూడా దానికి సరైన పనిలేకుంటే మీ జ్ఞాపకశక్తి క్షీణిస్తుంది. సుడోకు ఆడటం, క్రాస్‌వర్డ్‌ను పరిష్కరించడం లేదా కొత్త అభిరుచిని ప్రయత్నించడం కూడా మీ మెదడును నిమగ్నమై ఉంచుతుంది. ఫోన్ పక్కనపెట్టండి.. ప్రతి చిన్న విషయానికి మీ ఫోన్‌పై ఆధారపడటం వల్ల మీ మెదడు మందగిస్తుంది. నిరంతరం సమాచారం రావడం వల్ల మీ మనస్సు ఓవర్‌లోడ్ అవుతుంది, ముఖ్యమైన వివరాలపై దృష్టి పెట్టడం, గుర్తుకు తెచ్చుకోవడం కష్టమవుతుంది. అలాగే, స్క్రీన్‌లను ఎక్కువసేపు చూడటం వల్ల లోతైన ఆలోచన తగ్గుతుంది. మెదడు సమాచారాన్ని నిల్వ చేసే సామర్థ్యం బలహీనపడుతుంది. అందుకే ఫోన్ పక్కనపెట్టి బుర్రకు పనిపెట్టండి.

# టమాటాలతో కలిపి వండకూడని వంటకాలు..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** చాలా మంది పాలకూరతో టమాటాలను కలిపి వండకూడదని అంటారు. ఇలా తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు వస్తాయని చెప్తుంటారు. ఇందులో నిజమెంతో తెలియదు కానీ.. టమాటాలతో అస్సలు కలిపి తినకూడని ఫుడ్స్ కొన్నున్నాయి. మనకు తెలియకుండానే రోజూవారి కూరలు కొన్నింటిలో టమాటాలను విరివిగా వాడేస్తుంటాం. కానీ ఆ కూర రుచిలో ఈ తేడా తెలిసిపోతుంటుంది. ఈ కాంబినేషన్ వంటలు రుచిని చెడగొట్టడమే కాదు అరుగుదల సమస్యలను క్కూడా తెస్తుంటాయి. ఒకప్పుడు నువ్వులు, గసగసాలు, కొబ్బరి పొడి వంటివి వాడి వంటలు చేసేవారు. ఇప్పుడు చూద్దామన్నా వాటి జాడే లేదు. ఎందులో చూసినా టమాటాలే గ్రేవీ కోసం వాడేస్తున్నారు. ఆఖరికి నాన్ వెజ్ వంటల్లోనూ టమోటా ప్యూరీలను కలిపేస్తున్నారు. రెస్టారెంట్ల దగ్గర నుంచి ఇంట్లో వండుకునే కూరల వరకు ప్రతి కూరగాయల్లోనూ టమాటాలు ఉండాల్సిందే అన్నట్టు తయారైంది పరిస్థితి. కానీ కొన్ని కూరల్లో టమాటాలను అసలు కలపనేకూడదట. దీని వల్ల అది విరుద్ధ ఆహారంగా మారి అనేక అనారోగ్యాలను కలుగజేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. మరి టమాటాతో అస్సలు కలపకూడని ఆ పదార్థాలేంటో చూసేద్దాం..

పనస పొట్టు కూర.. చాలామంది పనస పొట్టు కూర ఎంతో ఇష్టంగా తింటుంటారు. ముఖ్యంగా శాఖాహారుల్లో దీనిని అమితంగా ఇష్టపడతారు. దీనిని చేసే పద్ధతి కూడా చాలా వెరైటీగా ఉంటుంది. కానీ గ్రేవీ కోసమో, రుచి కోసమో ఇందులో టమాటాలను మాత్రం చేర్చకండి. ఈ రెండు పదార్థాలు కలిపినప్పుడు వీటి రుచిని పాడుచేస్తుంది. అంతేకాదు ఇవి రెండు కలిపి తినడం కూడా మంచిది కాదంటారు. కాకరకాయలో టమాటా.. నో.. చేదు కూరగా పేరున్నప్పటికీ కాకరకాయ పులుసు పెడితే ఓ పట్టు పట్టందే వదిలిపెట్టరు. దీంతో వేపుడు, ఫ్రై, ఇగురు ఇలా రకరకాల వంటలు వండుతుంటారు. కాకరకాయ కారం కూడా ఎంతో మందికి నచ్చుతుంది. అయితే, చేదుకు పులుపు తోడైతే ఆ కాంబినేషన్ అమోఘంగా ఉంటుంది. అలాగని కాకరకాయలో టమాటాలు మాత్రం వేయకండి. దీనికి బదులుగా చింతపండు రసాన్ని వాడుకోవచ్చు. ఈ రెండు ఒకచోట కలిపి వండకూడని పదార్థాలు. కాకరకాయ రుచిని కూడా టమాటాలు పాడుచేస్తాయి. బెండకాయ జిగురులో మరింత జిగురు.. బెండకాయలను ఎవరైనా ఈజీగా వండుకోవచ్చు. అయితే, ఇందులో ఉండే జిగురు చాలా మందికి నచ్చదు. ఏమాత్రం తడి తగిలినా ఈ గుజ్జు మరింత ఎక్కువైపోయి కూరను పాడుచేస్తుంది. అయితే బెండకాయ వండేటప్పుడు రుచి కోసం టమాటాలను వేయకూడదట. ఇది ఈ కూరను మరింత జిగటగా మార్చేస్తుంది. ఎలా వండినా ఇందులో ఉండే జిగురు పోవడం లేదని కొందరు కంప్లైంట్ చేస్తుంటారు. మీరు ఇందులో టమాటాలు కలిపి వండుతున్నారేమో చూసుకోండి. దీని వల్ల బెండకాయ ఒరిజినల్ ఫ్లేవర్ కూడా మారిపోతుంటుంది. పాలకూరే కాదు ఆకుకూరలకు చేటే.. పాలకూరలో టమాటాలు వేయకూడదని చాలా మంది చెప్తుంటారు. అయితే ఒక్క పాలకూరలోనే కాదు.. ఇంకా చాలా కూరల్లో కూడా పాలకూరను కలిపి వండకూడదని నిపుణులు సూచిస్తున్నారు. సహజంగా ఆకుకూరలతో వండే సూప్స్ వంటి వాటిల్లో కూడా టమాటాలను కూడా వేసేస్తుంటారు. అయితే ఈ రెండిటి జోడీ వల్ల రుచిలో తేడాలు వచ్చే అవకాశం ఉంది. ఈ కూరలో అస్సలు కలపొద్దు.. బతువా అనేది ఒక రకమైన ఆకుకూర. దీనినే పప్పుకూర అని కూడా పిలుస్తారు. చలికాలంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంటుంది. దీని ఆకులు బాతు కాలు ఆకారంలో ఉంటాయి. దీని వల్ల అరుదైన పోషకాలు అందుతాయంటారు. ఈ కూర మీకెప్పుడైనా కనిపిస్తే అందులో టమాటాలు

వేయకూడదని గుర్తుపెట్టుకోండి.

# వాటర్ బాటిల్స్ మూతలు రకరకాల రంగుల్లో ఎందుకు ఉంటారు?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** వేసవి కాలం వచ్చేసింది. బానుడి ప్రతాపం అప్పుడే ప్రారంభమైంది. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వాటర్ బాటిల్ ఒకటి బ్యాగ్ లో వేసుకుని వెళ్తుంటారు చాలా మంది. అయితే మీరు వాటర్ బాటిల్స్ మూతలు ఎప్పుడైనా గమనించారా? రంగురంగుల్లో కనిపిస్తుంటాయి.. వీటి అర్థాలు మీకు తెలుసా? ఏదో ఒక పని నిమిత్తం తరచూ ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు లేదా వాకింగ్‌కు వెళ్లినప్పుడు వాటర్ బాటిల్ మనతో తీసుకెళ్తాం. నీరు లేకుండా గంటల పాటు పరుగెత్తడం కష్టంగా ఉంటుంది. పైగా ఎక్కువ నీరు తాగడం మంచిదని నిపుణులు కూడా సలహా ఇస్తుంటారు. చాలా మంది బయట వాటర్ బాటిల్స్ కొంటుంటారు. కానీ ఒక్కో వాటర్ బాటిల్ మూతలు వేర్వేరు రంగుల్లో ఉంటాయి. ఇలా ఎందుకు అని మీకెప్పుడైనా అనుమానం వచ్చిందా? వాస్తవానికి, ఈ రంగులు బాటిల్‌లో ఎలాంటి నీరు నింపబడిందో సూచిస్తాయి. రైలులోనో, బస్సులోనో ప్రయాణిస్తున్నప్పుడు తరచూ వాటర్ బాటిల్ కొంటుంటాం. ఈ బాటిళ్లలో చాలా వరకు బ్లూ కలర్ క్యాప్స్ ఉంటాయి. దీని వెనుక ప్రత్యేక కారణం ఏంటో తెలుసా?. బాటిల్‌కి బ్లూ క్యాప్ ఉంటే అది మినరల్ వాటర్ అని అర్థం. జర్నల్ ఆఫ్ ఫుడ్ కెమిస్ట్రీలో ప్రచురించబడిన 2023 అధ్యయనంలో నీలిరంగు క్యాప్ ఉన్న నీటిలో సాధారణ నీటి కంటే 10% ఎక్కువ కాల్షియం ఉంటుందని కనుగొన్నారు. ఇందులో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నట్లు గుర్తించారు. జియాంగ్జీ యూనివర్శిటీ ఆఫ్ ట్రెడిషనల్ చైనీస్ మెడిసిన్ ప్రొఫెసర్ డా. జియాంగ్ యున్ ఈ పరిశోధనలో పాల్గొన్నారు. ఆకుపచ్చ రంగు రుచిగల నీటిని సూచిస్తుంది. అంతేకాకుండా కొన్ని బ్రాండ్‌లు తమ బ్రాండ్ ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకుని మూత రంగులను ఎంచుకుంటాయి. అయితే ఒక్కో బాటిల్ పై నీటికి సంబంధించిన పూర్తి సమాచారం రాసి ఉంటుంది. అలాగే ఎరుపు మూత.. ఎరుపు మూత కార్బోనేటేడ్ నీటిని సూచిస్తుంది. పసుపు మూత విటమిన్లు, ఎలెక్ట్రోలైట్స్‌తో కూడిన నీటిని సూచిస్తుంది. నలుపు రంగు మూత: నలుపు రంగు మూత ప్రీమియం లేదా ఆల్కలీన్ వాటర్ బాటిళ్లలో కనిపిస్తుంది. ఈ బ్లాక్ క్యాప్ వాటర్ బాటిళ్లు చాలా అరుదు. ఈ రంగు క్యాప్ ఉన్న వాటర్ బాటిళ్లు ప్రీమియం నీటి ఉత్పత్తులకు మాత్రమే ఉపయోగించబడతాయి. చాలా మంది సెలబ్రిటీలు ఈ నీటిని తాగుతారు. పింక్ మూత?ి ంక్ కలర్ క్యాప్స్ ఉన్న వాటర్ బాటిల్స్ గురించి చెప్పాలంటే%ా% ఇది నీటి గురించి కాదు. చాలా



స్వచ్ఛంద సంస్థలు రొమ్ము క్యాన్సర్ గురించి అవగాహన పెంచడానికి ఈ రంగు క్యాప్‌లను ఉపయోగిస్తుంటాయి.


# పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా?





**తొలిఅడుగు, ఆరోగ్యం :** వైద్యుల నుంచి నిపుణుల వరకు అందరూ చెప్పేది.. ప్రతిరోజూ కనీసం ఒక సీజనల్ పండు తినాలని. విటమిన్లు ఎ, బి, సి, ఇ, కాల్షియం, ఇనుము నుంచి పొటాషియం వరకు పండ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో వివిధ రకాల పండ్లను చేర్చుకోవాలని చెబుతుంటారు. సీజన్‌ను బట్టి వివిధ రకాల పండ్లు మార్కెట్‌లో ప్రత్యక్షం అవుతాయి. ఖాళీ కడుపుతో నీరు తాగాలి.. కడుపు నిండుగా పండ్లు తినాలని పెద్దలు చెబుతుంటారు. వైద్యుల నుంచి నిపుణుల వరకు అందరూ చెప్పేది.. ప్రతిరోజూ కనీసం ఒక సీజనల్ పండు తినాలని చెబుతారు. విటమిన్లు ఎ, బి, సి, ఇ, కాల్షియం, ఇనుము నుంచి పొటాషియం వరకు పండ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో వివిధ రకాల పండ్లను చేర్చుకోవాలని చెబుతుంటారు. దాదాపు అన్ని పండ్లు వాటి స్వంత ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అవి అందించే పోషకాలు శరీరానికి చాలా కీలకం. అయితే చాలా మంది పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగుతుంటారు. ఈ పద్ధతి ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదని నిపుణులు అంటున్నారు. దీనివల్ల శరీరానికి వివిధ రకాల సమస్యలు వస్తాయట. పండ్లు తిన్న వెంటనే నీరు తాగితే జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. అజీర్ణం, ఆమ్లత్వం, అపానవాయువు వంటి సమస్యలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఫలితంగా శరీరం పండ్ల పోషకాలను సరిగ్గా గ్రహించలేకపోతుంది. పూర్తి ప్రయోజనాలను కూడా పొందదు. ముఖ్యంగా పుల్లని పండ్లు తిన్న తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణక్రియకు అంతరాయం కలుగుతుంది. పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల జీర్ణక్రియ ప్రక్రియ నెమ్మదిస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది మధుమేహానికి దారితీస్తుంది. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగకూడదని గుర్తుంచుకోవాలి. పండ్లు తిన్న వెంటనే నీరు త్రాగడం వల్ల శరీరంలో కఫం పెరుగుతుంది. ఇది దగ్గు, జలుబు, గొంతు నొప్పికి దారితీస్తుంది. పండ్లు తిన్న తర్వాత నీళ్లు తాగడం వల్ల దగ్గు వస్తుందని పెద్దలు చెప్పడం మీరు చాలాసార్లు వినే ఉంటారు. భోజనానికి అరగంట ముందు లేదా తర్వాత పండ్లు తినాలి.

# ఆహారం వల్ల మాత్రమే ఊబకాయం వస్తుందా..?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** భారతదేశంలో.. 2050 నాటికి అధిక బరువు ఉన్నవారి సంఖ్య 45 కోట్లకు పెరిగే అవకాశం ఉందని వైద్య పత్రిక ది లాన్సెట్ నివేదికలో పేర్కొంది.. ఊబకాయం 25 ఏళ్లు పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుందని పేర్కొంది.. ఇంకా చిన్నారుల్లో కూడా ఊబకాయం కనిపిస్తుండటం ఆందోళన కలిగించే విషయం.. అయితే.. ఊబకాయం పెరగడానికి ఆహారం ఒక కారణమని భావిస్తారు. ప్రస్తుత కాలంలో ఊబకాయం పెను సమస్యగా మారుతోంది.. అన్ని ప్రమాదకర జబ్బులకు కారణం స్థూలకాయమేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ వైద్య పత్రిక ది లాన్సెట్ సంచలన నివేదికను ప్రచురించింది. 2050 నాటికి భారతదేశంలో 25 ఏళ్లు పైబడిన అధిక బరువు ఉన్నవారి సంఖ్య 45 కోట్లకు పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. 2050 నాటికి 62 కోట్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడే అవకాశం ఉన్న ఈ జాబితాలో చైనా అగ్రస్థానంలో ఉంది. ఊబకాయం పెరగడానికి ప్రధాన కారణం ఆహారపు అలవాట్లు, జీవనశైలి అని నివేదిక పేర్కొంది. భారతదేశంలో ఊబకాయం సమస్య గణనీయంగా పెరుగుతోందని లాన్సెట్ డేటా చూపిస్తుంది. ఇప్పుడు పిల్లలు కూడా దాని బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తంచేసింది. సాధారణంగా ఊబకాయానికి కారణం ఆహారపు అలవాట్లు, జీవనశైలి అని చెబుతారు.. కానీ ఇది ఒక్కటే కారణం కాదు. జన్యుశాస్త్రం, హార్మోన్లు కూడా ఊబకాయానికి కారణమని నిపుణులు అంటున్నారు. కొంతమందికి ఊబకాయానికి జన్యు సిద్ధత ఉండవచ్చు.. ఈ సమస్య తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుంది. దీని కారణంగా, వారి శరీర శక్తి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ఆకలి పెరిగి ఊబకాయం పెరుగుతుంది. మీ కుటుంబంలో ఊబకాయం చరిత్ర ఉంటే.. మీకు ఊబకాయం (స్థూలకాయం) వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణుడు డాక్టర్ సమీర్ భాటి వివరిస్తున్నారు. ఇదంతా జన్యుశాస్త్రం వల్ల జరుగుతుంది. చాలా సందర్భాలలో, హార్మోన్ల వల్ల కూడా ఊబకాయం వస్తుంది. శరీరంలో లెప్టిన్ అనే హార్మోన్ ఉందని.. అది మీరు ఎప్పుడు తినాలో, ఎప్పుడు తినకూడదో మీ శరీరానికి తెలియజేస్తుందని డాక్టర్ భాటి వివరించారు. లెప్టిన్ పనితీరులో ఏదైనా తప్పు జరిగితే, అది తినడంపై నియంత్రణ కోల్పోవడానికి దారితీస్తుంది. ఫలితంగా ఊబకాయం పెరుగుతుంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# శ్రీలీల వల్ల 'ధమాకా' ఆడడమేంటి?



తొలిఅడుగు, సినిమా మాస్ రాజా రవితేజ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం.. ధమాకా. మిక్స్‌డ్ టాక్, యావరేజ్ రివ్యూస్‌తో మొదలైన ఈ చిత్రం.. ఎవ్వరూ ఊహించని విధంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఆశ్చర్యపరిచింది. ఐతే టాక్, రివ్యూలు గొప్పగా లేకపోయినా తట్టుకుని ఈ సినిమా అంత పెద్ద విజయం సాధించడానికి ఇందులోని పాటలు, శ్రీలీల గ్లామర్-డ్యాన్సులు ముఖ్య కారణం అనే చర్చ అప్పట్లో జరిగింది. ఇదే మాట ఆ సినిమా రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ దగ్గర ప్రస్తావిస్తే అతను ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. కేవలం హీరోయిన్ గ్లామర్, డ్యాన్సుల వల్ల సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. శ్రీలీల 'ధమాకా' తర్వాత కూడా చాలా సినిమాలు చేసింది కదా.. వాటిలోనూ అందంగా కనిపించింది, అదిరిపోయే డ్యాన్సులూ వేసింది.. మరి అవన్నీ హిట్టయ్యాయా అని అతను ప్రశ్నించాడు. ఏ సినిమా అయినా బాగా ఆడిందీ అంటే అందుకు ప్రధాన కారణం కథేనని ప్రసన్న కుమార్ అభిప్రాయపడ్డాడు. ఒక సినిమాలో పాటు మహా అయితే 20 నిమిషాలు ఉంటాయని.. ఆ 20 నిమిషాలు ప్రేక్షకులకు మంచి ఫీలింగ్ వస్తే సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. మిగతా రెండు గంటల పాటు కథను ఆసక్తికరంగా నడిపిస్తేనే ప్రేక్షకులు ఎంగేజ్ అవుతారని అతనన్నాడు. కథ బాగుండి అది సినిమాను డ్రైవ్ చేస్తే.. హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులు లాంటివి బోనస్ అవుతాయని.. సినిమా ఇంకా పెద్ద స్థాయికి వెళ్లడానికి తోడ్పడతాయని ప్రసన్న అభిప్రాయపడ్డాడు. అంతే తప్ప హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులతో ఏ సినిమా ఆడదన్నాడు.

# రష్మిక జోరుకు బ్రేక్ పడుతుందా



తొలిఅడుగు, సినిమా ఏ ముహూర్తంలో సికందర్ టీజర్ విడుదల చేశారో అప్పటి నుంచి సల్మాన్ ఖాన్ సినిమా ట్రోలర్స్ కి టార్గెట్ అయిపోయింది. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ నుంచి ఇలాంటి కంటెంట్ ఆశించలేదని మూవీ లవర్స్ షాక్ తింటున్నారు. ఇదే డైరెక్టర్ నుంచి శివ కార్తికేయన్ మదరాసి టీజర్ ఎంత పాజిటివ్ హైప్ తెచ్చిందో అందరూ చూసిందే. కానీ సికందర్ కేస్ రివర్స్ అవుతోంది. తాజాగా రిలీజ్ చేసిన పాట ప్రోమో మళ్ళీ లక్ష్యంగా మారిపోయింది. సల్మాన్ శరీరాన్ని విఎఫ్ఎక్స్ లో ఎడిటింగ్ చేశారని, జాగ్రత్తగా గమనిస్తే మొహానికి, దేహానికి మధ్య ఉన్న ప్యాచ్ స్పష్టంగా కనిపిస్తుందని ఆధారాలతో సహా ట్వీట్లు పెట్టి ఆడుకుంటున్నారు. ఇందులో నిజమెంతనేది పక్కనపెడితే రష్మిక మందన్న లుక్స్ మీద కూడా పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. గత మూడు బ్లాక్ బస్టర్స్ యానిమల్, పుష్ప 2, ఛావాలో తనకు గెటప్ పరంగానే కాక పెర్ఫార్మన్స్ చేయడానికి కూడా మంచి స్కోప్ దక్కింది. ముఖ్యంగా మొదటి రెండు సినిమాల్లో రన్బీర్ కపూర్, అల్లు అర్జున్ కు ధీటుగా కొన్ని సన్నివేశాలను అద్భుతంగా పండించింది. కానీ సికందర్ లో అలాంటి ఛాన్స్ ఉన్నట్టు లేదు. రెగ్యులర్ గా హీరోని చూడగానే మనసు పారేసుకుని, ఫంక్షన్ లో ఓ పాటేసుకుని తర్వాత అతని వెంట నడవడమనే రొటీన్ టెంప్లేట్ లోనే ఉంటుందని ముంబై వర్గాల అంచనా. ఏది ఎలా ఉన్నా ఇంకో పాతిక రోజుల్లో థియేటర్లలో అడుగు పెట్టబోతున్న సికందర్ కు ఇది ఏ మాత్రం శుభ శకునం కాదు. ఇకపై వదలబోయే ప్రమోషనల్ కంటెంట్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పుడున్న నెగటివిటీ ఖచ్చితంగా ఓపెనింగ్స్ మీద ప్రభావం చూపిస్తుంది.

# స్నేహితురాలి సినిమాకు సమంత 'ఎస్'

తొలిఅడుగు, సినిమా: సమంతని వెండితెరపై చూసి రెండేళ్లకు పైగానే గడిచిపోయాయి. 2023లో రెండు ఫ్లాపులు శాకుంతలం, ఖుషి పలకరించాక మళ్ళీ తన దర్శనం జరగలేదు. ఇటీవలే అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్ సిటాడెల్ హానీ బన్నీలో కనిపించింది కానీ అదేమీ ఆశించిన మేజిక్ చేయలేకపోయింది. ఎప్పుడో కొన్ని నెలల క్రితం మా ఇంటి బంగారం అంటూ స్వంత ప్రాజెక్టు ప్రకటించాక కనీసం దాని డీటెయిల్స్ కూడా షేర్ చేసుకోలేదు. ఇదిలా ఉండగా సమంతా మహిళా దర్శకురాలు నందిని రెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఇన్స్ టాలో డైరెక్టర్ పుట్టినరోజు సందర్భంగా పరస్పరం పంచుకున్న సందేశాలు చూస్తే అదే అనిపిస్తుంది. త్వరలోనే కలిసి పని చేసేందుకు ఎదురు చూస్తున్నట్టు ఇద్దరూ మెసేజ్ చేసుకోవడం ఒక ప్రాజెక్టు వైపు అడుగులు పడుతున్న సంకేతాన్ని ఇస్తున్నాయి. సామ్ కున్న అతి దగ్గరి స్నేహితుల్లో నందిని రెడ్డి ఒకరు. ఈ కలయికలో మొదట జబర్దస్త్ వచ్చింది. సిద్దార్థ్ హీరోగా రూపొందిన ఈ ఎంటర్ టైనర్ బాక్సాఫీస్ వద్ద ఆడకపోవడం పక్కనపెడితే కోర్టు తీర్పు వల్ల అసలెక్కడ దొరకని పరిస్థితి తలెత్తింది. సమంత నటన గురించి అప్పట్లో పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. తర్వాత ఓ బేబీ కోసం చేతులు కలిపారు. ఇది ఘన విజయం సాధించింది. తర్వాత నందిని రెడ్డి తీసిన అన్నీ మంచి శకునములే ఫెయిల్యూర్ గా నిలిచింది. సో అఫీషియల్ గా ప్రకటన వచ్చేదాకా ఎదురు చూడాల్సిందే కానీ మొత్తానికి మంచి కాంబోనే అవుతుంది. నిజానికి నందిని రెడ్డి టిల్లు స్క్వేర్ కన్నా ముందు సిద్ధూ జొన్నలగడ్డతో ఒక సినిమా ఓకే చేసుకున్నారు. కానీ ఏవేవో కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు.




# విజువల్ వండర్

తొలిఅడుగు, సినిమా మ్యూజిక్ డైరెక్టర్‌గా, నటుడిగా, నిర్మాతగా, హీరోగా జీవీ ప్రకాష్ కుమార్ రాణిస్తున్నారు. ఆయన తాజాగా 'కింగ్‌స్టన్' మూవీతో థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. ఫస్ట్ సీ అడ్వెంచర్ ఫ్యాంటసీ మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో 'బ్యాచిలర్' తరువాత మరోసారి దివ్యభారతి, జీవీ ప్రకాష్ జంటగా కనిపించబోతున్నారు. ఈ మూవీకి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు జీవీ ప్రకాష్ కుమార్ తన సొంత బ్యానర్ ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పై ఈ మూవీని నిర్మిస్తున్నారు. తమిళ, తెలుగు భాషల్లో ఈ సినిమా ఈ నెల 7న రిలీజ్ చేయబోతున్నారు. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తెలుగులో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హీరో నితిన్, డైరెక్టర్లు వెంకీ కుడుముల, వెంకీ అట్లూరి, మైత్రి మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ, 'ట్రైలర్ స్టన్నింగ్‌గా ఉంది. విజువల్స్ ఫెంటాస్టిక్‌గా ఉన్నాయి. ట్రైలరే ఇలా ఉంటే, ఇంక సినిమా ఎలా ఉంటుందో అనే ఆతృత పెరిగింది' అని తెలిపారు. 'ఈ మూవీని రిలీజ్ చేయబోతున్న గంగ ఎంటర్టైన్మెంట్స్ మహేశ్వర్ రెడ్డికి థ్యాంక్స్. 'కింగ్స్టన్' మూవీ ఒక బిగ్ డ్రీమ్. నిర్మాతగా ఇది నా ఫస్ట్ మూవీ. 'హ్యారీ పోటర్' లాంటి మల్టీ యూనివర్స్ సినిమాలు చూసినప్పుడు డ్రీమ్‌లోకి వెళ్లినట్టుగా అనిపిస్తుంది. అలాంటి సినిమాలను చూసి ఇన్స్పైర్ అయ్యి, రెడ్డి మాట్లాడుతూ, 'ట్రైలర్‌ని చూసాము. అద్భుతంగా ఉంది.



# శ్రీకాంత్, ప్రణయ్ శుభారంభం



తొలిఅడుగు, ఒర్లీన్స్: ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఒర్లీన్స్ మాస్టర్స్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీ తొలి రౌండ్‌లో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు దక్కాయి. తొలి రౌండ్‌లో కిదాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్, అయూశ్ శెట్టి గెలిచి ముందంజ వేయగా కిరణ్ జార్జి, మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా పోరాటం మొదటి రౌండ్‌లోనే ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-19, 21-14తో టకహాషి (జపాన్)ను ఓడించగా ప్రణయ్ 21-11, 20-22, 21-9తో వాంగ్ జు (చైనీస్ తైపీ)పై గెలిచాడు.

# ఆచంట అల్విదా టీటీకి శరత్ కమల్ గుడ్‌బై



తొలిఅడుగు, చెన్నై: భారత టేబుల్ టెన్నిస్ దిగ్గజం, ఐదుసార్లు ఒలింపియన్ ఆచంట శరత్ కమల్ తన 22 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికాడు. 42 ఏండ్ల వయసులోనూ కుర్రాళ్లతో కలిసి టీటీ లీగ్‌లలో పోటీ పడుతున్న శరత్.. ఈనెల చివర్లో చెన్నై వేదికగా జరుగనున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) తన కెరీర్‌లో చివరి టోర్నీ అని ప్రకటించాడు. 1982లో చెన్నైలోని ఓ తెలుగు కుటుంబంలో పుట్టిన శరత్.. రెండేండ్లకే రాకెట్ పట్టి చిన్ననాటి నుంచే ఆటపై మక్కువ పెంచుకున్నాడు. 20 ఏండ్లకే (2002లో) జాతీయ జట్టులోకి అరంగేట్రం చేసిన అతడు.. సుదీర్ఘ కెరీర్‌లో భారత టేబుల్ టెన్నిస్ ముఖచిత్రంగా ఎదిగాడు. 22 ఏండ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో అతడు ఏడు కామన్వెల్త్ స్వర్ణాలు నెగ్గడంతో పాటు మూడు రజతాలు, మూడు కాంస్యాలు సాధించాడు. ఆసియా క్రీడల్లో రెండు కాంస్యాలు, ఆసియా చాంపియన్‌షిప్‌లో నాలుగు సార్లు కంచు మోత మోగించాడు. పదిసార్లు నేషనల్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నాడు. 2004, 2008, 2016, 2020, 2024 ఒలింపిక్స్‌లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన శరత్ స్పందిస్తూ.. 'రెండేండ్ల వయసున్నప్పుడు నేను మొదటిసారిగా రాకెట్ పట్టుకున్నా. కానీ అదే నా కెరీర్ అవుతుందని అప్పుడు నాకు తెలియలేదు. నేను ఆట నుంచి పూర్తిగా వైదొలుగుతున్నానని చెప్పట్లేదు కానీ నా రాకెట్, తలకు కట్టుకునే బ్యాండ్‌కు కాస్త రెస్ట్ ఇస్తున్నా. నా కెరీర్‌ను ప్రారంభించిన చోటే (చెన్నై) ముగించాలనుకుంటున్నా' అని రాసుకొచ్చాడు.

# వన్డేలకు స్మిత్ వీడ్కోలు



తొలిఅడుగు, దుబాయ్: ఆధునిక క్రికెట్‌లో ఫ్యాబ్-4 క్రికెటర్ల జాబితాలో ఒకడిగా గుర్తింపు దక్కించుకున్న ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ స్టీవ్ స్మిత్ వన్డేలకు వీడ్కోలు పలికాడు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో ముగిసిన తొలి సెమీస్‌లో ఓటమి తర్వాత స్మిత్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. 35 ఏండ్ల స్మిత్.. తన సుదీర్ఘ కెరీర్‌లో 170 వన్డేలు ఆడి 43.08 సగటుతో 5,800 పరుగులు చేశాడు. ఇందులో 12 శతకాలు, 35 అర్ధ శతకాలున్నాయి.

గత దశాబ్దంన్నర కాలంలో ఆస్ట్రేలియా మిడిలార్డర్‌లో అత్యంత నమ్మదగిన బ్యాటర్‌గా పేరున్న అతడు.. వన్డేలకు వీడ్కోలు పలికినా టెస్టులు, టీ20లలో కొనసాగనున్నాడు. 2010లో లెగ్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన స్మిత్.. ఆస్ట్రేలియా గెలిచిన 2015, 2023 వన్డే ప్రపంచకప్ జట్లలో సభ్యుడిగా ఉన్నాడు. ఫామ్‌తో సంబంధం లేకుండా రాణించే స్మిత్.. మైఖేల్ క్లార్క్ నుంచి 2015లో వన్డే జట్టు పగ్గాలను అందుకుని ఆసీస్‌కు 64 మ్యాచ్‌లలో సారథిగా వ్యవహరించాడు.

తాజాగా ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం నేపథ్యంలో స్మిత్.. చాంపియన్స్ ట్రోఫీలో కెప్టెన్సీ బాధ్యతలు మోశాడు. రిటైర్మెంట్‌పై స్మిత్ స్పందిస్తూ.. 'ఇది గొప్ప ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతీ క్షణాన్నీ ఆస్వాదించా. ఈ ఫార్మాట్‌లో నాకు ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలున్నాయి. రెండు వరల్డ్ కప్‌లు నెగ్గిన జట్లలో సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడు నా దృష్టంతా టెస్టు క్రికెట్ మీదే. నా మొదటి ప్రాధాన్యం టెస్టులే' అని తెలిపాడు. స్మిత్ నిర్ణయం అనంతరం క్రికెట్ ఆస్ట్రేలియాతో పాటు ఆసీస్ దిగ్గజాలు అతడి సేవలను కొనియాడారు.

# ఫైనల్‌కు కివీస్ దక్షిణాఫ్రికాపై ఘనవిజయం



తొలిఅడుగు, లాహోర్: ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌తో తలపడే ప్రత్యర్థి తేలిపోయింది. లాహోర్ వేదికగా ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి టీమ్ఇండియాతో టైటిల్ పోరుకు సిద్ధమైంది. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగుల రికార్డు (ఈ టోర్నీలో ఇదే అత్యుత్తమం) స్కోరు చేసింది. అద్భుత ఫామ్‌లో ఉన్న రచిన్ రవీంద్ర (101 బంతుల్లో 108, 13 ఫోర్లు, 1 సిక్స్), కేన్ విలియమ్సన్ (94 బంతుల్లో 102, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) శతకాలతో చెలరేగారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా.. 312/9 వద్దే ఆగిపోయింది. డేవిడ్ మిల్లర్ (67 బంతుల్లో 100 నాటౌట్, 10 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు శతకంతో మెరిసినా వాన్‌డర్ డసెన్ (66 బంతుల్లో 69, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), బవుమా (71 బంతుల్లో 56, 4 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా సఫారీలను విజయతీరాలకు చేర్చలేదు. కివీస్ సారథి మిచెల్ శాంట్నర్ (3/43) సఫారీలను కట్టడి చేశాడు. రచిన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**రచిన్, విలియమ్సన్ శతకాల హోరు**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న శాంట్నర్ నమ్మకాన్ని నిలబెడుతూ కివీస్ ఓపెనర్లు రచిన్, యంగ్ (21) ఆ జట్టుకు మంచి ఆరంభమే అందించారు. ఆ జట్టు 48 పరుగుల వద్ద ఎంగిడి.. యంగ్‌ను ఔట్ చేయడంతో కివీస్ తొలి వికెట్ కోల్పోయింది. కానీ ఆ తర్వాత సఫారీ బౌలర్లు వికెట్ తీయడానికి సుమారు 25 ఓవర్లు వేచి చూడాల్సి వచ్చింది. యంగ్ స్థానంలో వచ్చిన విలియమ్సన్‌తో కలిసి రచిన్ రవీంద్ర సఫారీ బౌలర్లను ఆటాడుకున్నాడు. ఎంగిడి, రబాడా, మహారాజ్, జాన్సెన్‌ను దీటుగా ఎదుర్కున్నాడు. 93 బంతుల్లో తన కెరీర్‌లో ఐదో శతకాన్ని అందుకున్న రచిన్‌ను రబాడా పెవిలియన్‌కు పంపడంతో 164 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 40వ ఓవర్లో విలియమ్సన్ వన్డేలలో 15వ శతకాన్ని నమోదుచేశాడు. అదే ఓవర్లో అతడు నిష్క్రమించినా ఆఖర్లో మిచెల్ (49), ఫిలిప్స్ (49 నాటౌట్) ధాటిగా ఆడటంతో కివీస్ భారీ స్కోరు సాధించింది.

**మిల్లర్ మెరుపులు వృథా**

భారీ ఛేదనలో సౌతాఫ్రికా 5వ ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయింది. కానీ బవుమా, డసెన్ పోరాటం ఆ జట్టుకు ఆశలు కల్పించింది. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 105 పరుగులు జోడించారు. అయితే కివీస్ సారథి శాంట్నర్.. సఫారీలను కోలుకోలేని దెబ్బకొట్టాడు. 23వ ఓవర్లో బవుమాను ఔట్ చేసిన అతడు.. 27వ ఓవర్లో డసెన్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. తన తర్వాతి ఓవర్లో అతడు.. ప్రమాదకర క్లాసెన్ (3)ను ఔట్ చేయడంతో సఫారీల ఆశలు ఆవిరయ్యాయి. మార్క్రమ్ (31) నిరాశపరిచినా ఆఖర్లో మిల్లర్ పోరాటం దక్షిణాఫ్రికా ఓటమి అంతరాన్ని తగ్గించినా అతడి ఇన్నింగ్స్ మాత్రం ప్రేక్షకులను అలరించింది.

**భారత్ %శ% కివీస్**

ఈనెల 9న దుబాయ్‌లో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్, న్యూజిలాండ్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి సెమీస్‌లో టీమ్ఇండియా.. ఆస్ట్రేలియాను ఓడించగా కివీస్.. సౌతాఫ్రికాను చిత్తుచేసి టైటిల్ పోరుకు సిద్ధమైంది. ఈ రెండు జట్లూ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా 2000 ఎడిషన్ తుదిపోరులో ముఖాముఖి తలపడగా అందులో కివీస్‌దే పైచేయి అయింది. 2021 ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌లోనూ భారత్‌కు పరాభవం తప్పలేదు. 2019 వన్డే ప్రపంచకప్‌లో సెమీస్ పోరు సందర్భంగా ధోనీ రనౌట్ ఇప్పటికీ భారత అభిమానులకు మరిచిపోలేని పీడకలే. మరి దుబాయ్‌లో అదృష్టం ఎవరిని వరించేనో?

**సంక్షిప్త స్కోర్లు**

న్యూజిలాండ్: 50 ఓవర్లలో 362/6 (రచిన్ 108, విలియమ్సన్ 102, ఎంగిడి 3/72, రబాడా 2/70)బీ దక్షిణాఫ్రికా: 50 ఓవర్లలో 312/9 (మిల్లర్ 100 నాటౌట్, డసెన్ 69, శాంట్నర్ 3/43, ఫిలిప్స్ 2/27)